since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
01-05-2025


## ఘనంగా శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కలెక్టరేట్లో ఐడిఓసి సమావేశ మందిరములో నిర్వహించిన వేడుకలకు అదనపు కలెక్టర్ అంకిత్, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి బి. స్రవంతి, జిల్లా సహాయ వెబత అభివృద్ధి అధికారి పి.నర్సయ్య,సి.గంగాధర్, లింగాయత్ వర్గం నుంచి వి.చంద్రశేఖర్, యల్. బసవన్న, బి.రాజ్కుమార్,బుస్స అంజనేయులు, రాజేశ్వర్,బిసి నాయకులు, వసతి గృహ సంక్షేమాధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 5.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి
### వీ.సీ ద్వారా కలెక్టర్లతో మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల సమీక్ష



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లాలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగుతోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. యాసంగి ధాన్యం సేకరణపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తో కలిసి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి గురించి కలెక్టర్ మంత్రి ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. యాసంగిలో జిల్లాలో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని, కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటికే 5.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. ఇందులో 5.34 లక్షల మెట్రిక్ టన్నులు సన్న ధాన్యం సేకరణ జరిగిందని, దొడ్డు రకం ధాన్యం 40 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని వివరించారు. మే చివరి వారం నాటికి లక్ష్యం మేరకు పూర్తిస్థాయిలో 8లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేలా ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 700 పైచిలుకు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ జరుగుతోందని అన్నారు. ఇంకనూ లక్షన్నర మెట్రిక్ టన్నుల వరకు సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశాలు ఉన్నాయని మంత్రుల దృష్టికి తెచ్చారు. ఇతర రాష్ట్రాల ధాన్యం జిల్లాకు రాకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశామని, ముఖ్యంగా జిల్లాకు ఆనుకుని ఉన్న మహారాష్ట్ర సరిహద్దులో మూడు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంచామని, గన్నీ బ్యాగులు వంటి వాటి కొరత లేదని అన్నారు. ప్యాడీ క్లీనర్లు, టార్పలిన్లు, తూకం యంత్రాలు సరిపడా ఉన్నాయని వివరించారు. ప్రతి కేంద్రంలోనూ సన్న ధాన్యం నిర్ధారణకు గ్రెయిన్ క్యాలీపర్లు వినియోగిస్తున్నారని తెలిపారు. సేకరించిన ధాన్యానికి సంబంధించి వెంటదివెంట రైతుల ఖాతాలలో బిల్లులు జమ చేస్తున్నామని, ఇప్పటివరకు రూ. 875 కోట్ల మేరకు బిల్లుల చెల్లింపులు జరిగాయని కలెక్టర్ వివరించారు. అయితే సన్నలకు సంబంధించిన బోనస్ డబ్బులు మంజూరు కావాల్సి ఉందని అన్నారు. రైస్ మిల్లుల వద్ద, కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ కూడా ధాన్యం తూకంలో తరుగు పేరిట కోతలు అమలు చేయకుండా పక్కాగా పర్యవేక్షణ జరుపుతున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి నిర్ధారిత రైస్ మిల్లులకు వెంటవెంటనే ధాన్యం తరలించేలా సరిపడా సంఖ్యలో లారీలను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు.. మంత్రి ఉత్తంకుమార్ ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.., ఈసారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54.89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఎక్కడ కూడా రైతులు ధాన్యం అమ్మకం విషయంలో ఇబ్బంది పడకుండా చూడాలని, ముఖ్యంగా లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా పోలీస్, రవాణా శాఖలతో సమన్వయాన్ని పెంపొందించుకుని ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు సకాలంలో అందించేలా చూడాలని, మిల్లుల సామర్థ్యానికి అనుగుణంగా పూర్తిస్థాయిలో ధాన్యం నిల్వలను కేటాయించాలని సూచించారు. మిల్లర్లు ధాన్యం నిల్వ చేసుకునేందుకు వీలుగా గిడ్డంగులను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అకాల వర్షాల వల్ల ధాన్యం నిల్వలు తడిసిపోకుండా వాతావరణ పరిస్థితుల గురించి క్షేత్రస్థాయి అధికారులు,సిబ్బంది ముందస్తుగానే రైతులకు తెలియజేస్తూ వారిని అప్రమత్తం చేసేలా చూడాలన్నారు. మరో రెండు, మూడు వారాల పాటు ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగనున్న దృష్ట్యా, ఎలాంటి ఇబ్బందులకు ఆస్కారం లేకుండా సాఫీగా కొనుగోళ్లు పూర్తయ్యేలా అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు.వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బసవేశ్వర జయంతి వేడుకలు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టర్ వికాస్ మహతో బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బసవేశ్వరుడు సమసమాజ స్థాపన కోసం పోరాటం చేశాడని, ఆయన అన్ని వర్గాలను, మతాలను సమానంగా చేశారన్నారు.లింగవివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని అన్నారు. లింగాయత ధర్మం స్థాపించి చిరు ప్రాయంలోనే శివపురాణం గాధలను అవగతం చేసుకున్న మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీర శైవ లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర రావు దేశాయ్,వీర శైవ లింగాయత్ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

## బాలికలకు, మహిళలకులకు ఆత్మ రక్షణ ప్రధాన అంశం

### టైక్వాండో కోచ్ కే. మనోజ్ కుమార్
### సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నేటి రోజుల్లో బాలికలకు, మహిళలకు తమను తాము రక్షించుకునేందుకు ఆత్మ రక్షణ అనేది ప్రధాన అంశంగా మారిందని జిల్లా టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కోచ్ కే. మనోజ్ కుమార్ అన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు నగరంలోని ముబారక్ నగర్ లో గల ఆర్ బి వి ఆర్ ఆర్ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో భాగంగా సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ,అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,కోచ్ కాంచీపురం మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా నాలుగవ రోజు సెల్ఫ్ డిఫెన్స్ తో పాటు మోటివేషన్ క్లాసెస్ నిర్వహించారు.తమను తాము రక్షించుకోవడంలో బాలికలు ఏ విధమైన చిట్కాలు ఉపయోగించాలో ప్రయోగాత్మకంగా చూపించారు.నేటి రోజుల్లో బాలికలపై,మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవాలంటే ఇలాంటి ఆత్మరక్షణకు సంబంధించిన శిక్షణ తరగతుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ముందు ఉండడంతో పాటు ఆత్మ రక్షణ అనేది ప్రధాన అంశంగా మారిందని మనోజ్ అన్నారు. దీనిపై నిజామాబాద్ జిల్లా పోలీసు శాఖ ముందుకు వచ్చి ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి ఎంతోమంది బాలికలను చైతన్యవంతులుగా చేయడంలో పోలీస్ శాఖ ఘనత సాధించిందన్నారు. ఇలాంటి అవకాశాలను కల్పించేందుకు ఈ వేదికలు ఎంతో దోహదపడతాయన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు క్రమం తప్పకుండా నిరంతర సాధన చేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే తనను సంప్రదించాలని కోరారు.

## బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్ నగరంలోని ముబారక్ నగర్ లో గల ఆర్ బి వి ఆర్ ఆర్ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో భాగంగా సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కోచ్ కాంచీపురం మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగవ రోజు సెల్ఫ్ డిఫెన్స్ తో పాటు మోటివేషన్ క్లాసెస్ నిర్వహించారు. తమను తాము రక్షించుకోవడంలో బాలికలు ఏ విధమైన చిట్కాలు ఉపయోగించాలో ప్రయోగాత్మకంగా చూపించారు. నేటి రోజుల్లో బాలికలపై, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవాలంటే ఇలాంటి ఆత్మరక్షణకు సంబంధించిన శిక్షణ తరగతుల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో ముందు ఉండడంతో పాటు ఆత్మ రక్షణ అనేది ప్రధాన అంశంగా మారిందని మనోజ్ అన్నారు. దీనిపై నిజామాబాద్ జిల్లా పోలీసు శాఖ ముందుకు వచ్చి ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించి ఎంతోమంది బాలికలను చైతన్యవంతులుగా చేయడంలో పోలీస్ శాఖ ఘనత సాధించిందన్నారు. ఇలాంటి అవకాశాలను కల్పించేందుకు ఈ వేదికలు ఎంతో దోహదపడతాయన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు క్రమం తప్పకుండా నిరంతర సాధన చేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే తనను సంప్రదించాలని కోరారు.

## సంస్కృత భాషను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశపెట్టాలనే జీవో శుభపరిణామం




### సంస్కృత భాషను చదువుతేనే తెలుగు స్పష్టంగా మాట్లాడగలం
### సంస్కృతం ఉంటే కళాశాలలో అధిక అడ్మిషన్లకు అవకాశం
### జిల్లా సంస్కృత అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ భరద్వాజ్

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

అన్ని భాషలతో పాటు సంస్కృత భాషను సైతం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశపెట్టాలని గత కొన్ని రోజుల క్రితం జీవో విడుదల చేయడం శుభ పరిణామం అని నిజామాబాద్ జిల్లా సంస్కృత అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ భరద్వాజ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా సంస్కృత అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సంఘ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ భరద్వాజ్ మాట్లాడుతూ మన తెలంగాణ ప్రభుత్వం అన్ని భాషల జ్ఞానాన్ని విద్యార్థులందరికీ అందించాలని, అన్ని భాషలతో పాటు సంస్కృత భాషను కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశపెట్టాలని గత కొన్ని రోజుల క్రితం జీవో విడుదల చేయడం జరిగిందన్నారు. ఇది శుభ పరిణామం కానీ కొందరు మాత్రమే అన్ని భాషలను సమర్థిస్తూ సంస్కృత భాషను మాత్రం వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ విషయం రాష్ట్రానికి, దేశానికి మంచిది కాదన్నారు. సంస్కృత భాష చదువుతేనే తెలుగు స్పష్టంగా మాట్లాడగలం, ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంస్కృతం ఉంటే అనేకమంది విద్యార్థులు ఎక్కువ అడ్మిషన్స్ తీసుకునే అవకాశం ఉందన్నారు. తెలుగు భాషకు మేము వ్యతిరేకం కాదు కానీ తెలుగు భాషలో 60 శాతం సంస్కృత పదాలే ఉన్నాయని తెలియక కొందరు అవివేకంగా మాట్లాడడం బాధాకరమన్నారు. సంస్కృత భాషనే మన దేశ, రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలను నేర్పుతుందని ఆయన స్పష్టం చేశారు. కావున ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే అమలుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ భరద్వాజ్, హెూం శంకర్, బసవేశ్వర్, వెంకటేష్, గిరీష్, దేవయ్య, బాలరాజు, నాగార్జున, తదితర సంస్కృత అధ్యాపకులు పాల్గొన్నారు.

## అధికార క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా నాయకులు షేక్ కైసర్



టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

మునుగోడు నియోజకవర్గంలోని మండల కేంద్రంలో మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసన సభ్యుల వసతి గృహము మరియు అధికార క్యాంపు నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్ పాల్గొని ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసే క్యాబినెట్ విస్తరణలో భాగంగా మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావడం ఖాయం అని ఆయన అన్నారు.రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తే ఉమ్మడి నల్గొండ జిల్లా మొత్తం అభివృద్ధి చెంది సస్యశ్యామలం అవుతుంది అని రాజగోపాల్ రెడ్డి పేద ప్రజలకు అండగా నిలపడి పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపే ప్రజా నాయకుడు అని మునుగోడు నియోజకవర్గంలో ఎంతో మంది తల్లి తండ్రులు కోల్పోయిన చిన్నారులకు తన సొంత నిధులతో ఇల్లులు నిర్మించి వారికి అండగా నిలబడిన నాయకుడు రాజగోపాల్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 11 నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గెలిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప రాజకీయ నాయకుడు రాజగోపాల్ రెడ్డి అని అన్నారు. కావున రాజగోపాల్ రెడ్డికి త్వరలో ఏర్పాటు చేసే మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి ఇవ్వాలని పత్రిక ప్రకటన ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి తదితరులు పాల్గొన్నారు.

## కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

### బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్



టైమ్స్ అఫ్ వార్త -మునుగోడు రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు
కేంద్రం ప్రభుత్వం జనగణన పాటు కులగణన కూడా చేయడం హర్షించదగ్గ విషయం అని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమళ్ళకార్తీక్ గౌడ్ అన్నారు. ఆయన మీడియా తో మాట్లాడుతూ పలించిన బీసీల పోరాటం ఇప్పటికైనా గొప్ప నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ ధన్యవాదాలు. బీసీ సంక్షేమ సంఘంజాతీయ అధ్యక్షులు జాజుల శీనన్న ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని పెద్ద ఎత్తున ఎప్రిల్ 2 న ఢిల్లీలో చేసిన బీసీలు ధర్నా చేయడం జరిగింది. దీని తో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇటీవలే కుల గణన ఆధారంగా బీసీ లకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసింది. అలాగే బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కూడా సమగ్ర కులగణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం పై మరింత వత్తిడి పెరగడంతో కేంద్ర ప్రభుత్వం క్యాబినెట్లో జనగణలో కులగనన చేస్తామని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం ఇప్పటికైన సామాజిక రిజర్వేషన్ల పై విధించిన 50% పరిమితిని ఎత్తి వేసి, తెలంగాణలో 42%, బీహార్ లో 65% రిజర్వేషన్లకు కేంద్రం ఆమోదించాలి.దేశ వ్యాప్తంగా కులగణన మొదలు పెట్టి, బీసీ రిజర్వేషన్లు జనాభా ధమాషా ప్రకారం పెంచే వరకు దేశ వ్యాప్తంగా బీసీల పోరాటాన్ని ఆపేదిలేదు అని అన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
01-05-2025


# రోడ్డు ప్రమాదాలు నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గతంలో జరిగిన రోడ్డు ప్రమాదల సంఖ్యను తగ్గించి, ప్రజల ప్రాణాలు కాపాడుటకు, ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్, డిఐజి తెలిపారు. నెలవారీ సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచి ర్యాల జోన్ల పోలీస్ అధికారులతో బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్,జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబం ధించిన నేరస్తుల అరెస్టు,దర్యాప్తు, సాక్ష్యాదారుల సేకరణ,చార్జ్ షీట్ కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు,మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు,పోక్సో కేసులు, మిస్సింగ్,గంజాయి, రోడ్డు ప్రమాదాలకు సంబంధించి సమాచారంతో పాటు కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని,మొదలైన అంశాలపై ఆయన స్టేషన్లో వారిగా, పోలీస్ అధికారులతో సమీక్ష జరిపారు. ఇదే విధంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకో వాల్సిన ముందస్తు చర్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్ సేఫ్టీ విభాగంతో కలిసి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలు కారణాలపై విశ్లేషణ చేసి,ప్రమాదం నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రాంతాల్లో విలేజ్,టౌన్ సేఫ్టీ కమిటీలు ఆదేశించారు. ఈ కార్య క్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్,పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపి రాఘ వేంద్రరావు, మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్,పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు,బెల్లంపల్లి ఏసిపి రవి కు మార్, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు,ఏసిపి మల్లారెడ్డి,ఏఆర్ ఏసిపి ప్రతాప్,ఏవో శ్రీని వాస్,సిఐలు,వివిధ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# పదోతరగతి పరీక్షల ఫలితాలలో కృష్ణవేణి స్కూల్ విజయ కేతనం ..



టైమ్స్ అఫ్ వార్త చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

చౌటుప్పల్ మున్సిపాలిటి లోని కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయ దుందుబీ మోగించారు. దొంతరి శాలిని 600 ల మార్కులకు గాను 559 మార్కులు,యండి రబియ 556 మార్కులు,వర్కాల రోహిత్ 550 మార్కులు మరియు 25 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు,51 మంది విద్యార్థులకు 400 పైగా మార్కుల సాధించినందుకు పాఠశాల చైర్మన్ శ్రీ గుత్తా గోపాల్ రెడ్డి కవిత విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉయ్యాలా రమేష్ సీనియర్ ఉపాధ్యాయురాలు వాహేదా బేగం,వెంకటేష్,ప్రియదర్శిని,భవాని,ప్రశాంతి,వాణి,పీయిటి లింగ స్వామి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..

# పద్మశాలి సంఘం అధ్యక్షునికి సన్మానం

**పద్మశాలి యువజన సంఘం మాజీ మండల అధ్యక్షులు**

**గుజ్జరి శ్రవణ్ కుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో యువజన కాంగ్రెస్ నారాయణపూర్ మండల కమిటీ ఉపాధ్యక్షులు గుజ్జరి శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా పద్మశాలి కుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన గజం సత్యనారాయణ కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సత్కరించారు ఈ సన్మాన కార్యక్రమంలో గజం సత్యనారాయణ మాట్లాడుతూ సంఘ బలోపేతం సంఘ భవన నిర్మాణానికి పద్మశాలి ఐక్యత కోసం పాటుపడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గజం శ్రీకాంత్ దామర్ల వేణు కర్నాటి యాదగిరి సుంకు పవన్ పాల్గొనడం జరిగింది.

# పదోన్నతితో మరింత బాధ్యత

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**ఏఎస్ఐ లకు ఎస్ఐ లుగా పదోన్నతి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



పోలీస్ శాఖలో పదోన్నతితో స్థాయితో పాటు బాధ్యత సైతం పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణ యుతంగా నిర్వహిస్తూ, ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్, డిఐజి తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ లుగా విధులు నిర్వహిస్తూ ఎస్ఐ లుగా పదోన్నతి పొందిన సయ్యద్ మజారుద్దీన్, అబ్దుల్ మున్నీర్ అహ్మద్, ఎం రాజన్న, ఆర్ బిక్ లాల్ లను ఆయన అభినందించి, వారు ర్యాంక్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ, పదోన్నతులతోనే పోలీసులకు గుర్తింపు, ఉత్సాహం వస్తుందని, ఎలాంటి రిమార్కులు లేకుండా మిగిలిన సర్వీస్ ను పూర్తి చేసి, విధుల్లో మంచి తీరు కనబరిచి, మరెన్నో పదోన్నతులు పొందాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విధులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ ను పూర్తిచేసి, మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు.

# 5వ స్ట్రక్చరల్ సమావేశంలో
# పలు అంశాలపై ఏకాభిప్రాయం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియా జిఎం కార్యాలయంలో బుధవారం గుర్తింపు కార్మిక సంఘమైనా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) తో నిర్వహించిన 5వ నెల ఏరియా స్థాయి స్ట్రక్చరల్ సమావేశాల్లో పలు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరింది. ఏరియా ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, గుర్తింపు సంఘ నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధన సహకరించారో, అదేవిధంగా ఇక ముందు సైతం సహకరించాలని యూనియన్ నాయకులను కోరారు. అదేవిధంగా ఈ సమావేశంలో 4వ స్ట్రక్చరల్ సమావేశంలో జరిగిన పనుల పురోగతి గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డిజిఎం ఐఈడి రాజన్న, డిజిఎం ఈ అండ్ ఎం వెంకటరమణ, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, సివిల్ ఎస్ఈ రాము, రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ ప్రసన్నకుమార్,డివైపిఎం మైత్రేయ బంధు, ఏరియా సెక్యూరిటీ అధికారి ఎన్ రవి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘనంగా సత్కారం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి బుధవారం ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, ఐపిఎస్, డిఐజి ఘనంగా సత్కరించారు. కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఇన్స్పెక్టర్ డి కమలాకర్, ఏఆర్ ఎస్ఐ ఎం నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎస్ సుందర్ రావు లను సిపి పూలమాలలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ, తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి విధి నిర్వహణ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి, రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని తెలిపారు. ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ,వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు,వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని వారి శేష జీవితం సుఖ సంతోషాలతో,ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్,పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు,ఏఓ శ్రీనివాస్,రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం,పదవీవిరమణ పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# ఎస్ఎస్సి ఫలితాల్లో జిల్లాకు 16వ స్థానం

**బాలికలు 97 శాతం, బాలురు 95 శాతం ఉత్తీర్ణత**

**జిల్లా వ్యాప్తంగా 22,694 మంది హాజరు కాగా**

**ఉత్తీర్ణులైన వారు 21,928 మంది**

**గతేడాది 93%, ఈ సంవత్సరం 96% ఉత్తీర్ణులు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

2024 - 25 విద్యా సంవత్సరానికి గాను నిజామాబాద్ జిల్లా ఈసారి 16వ స్థానంలో నిలిచింది. 99 శాతం ఉత్తీర్ణతతో మహబూబాబాద్ ప్రథమ స్థానం, సంగారెడ్డి ద్వితీయ స్థానంలో నిలువగా జనగామ,జగిత్యాల,రాజన్న సిరిసిల్ల జిల్లాలు మొదటి ఐదు స్థానాలు సొంతం చేసుకున్నాయి. అయితే గత ఏడాది నిజామాబాద్ జిల్లా 14వ స్థానంలో నిలవగా ఈసారి రెండు స్థానాలు దిగి 16వ స్థానానికి పడిపోయింది. కాగా గ తేడాది 93% ఉత్తీర్ణత సాధించగా ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 96కు పెరిగింది. అయితే ఈ సంవత్సరం 22,694 మంది విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షకు హాజరుకాగా అందులో నుంచి 21,928 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 11,433 మంది బాలురు కాగా 11,261 మంది బాలికలు ఉన్నారు. దీంతో 766 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఈ సంవత్సరం పదో తరగతి వార్షిక పరీక్షల్లో బాలికల విభాగంలో 10,953 మంది ఉత్తీర్ణులు కాగా బాలుర విభాగంలో 10,975 మంది విద్యార్థులు ఉత్తర్నులయ్యారు. దీంతో మొత్తానికి నిజామాబాద్ జిల్లా 96.62 % ఉత్తీర్ణత సాధించింది. జూన్ 3 నుంచి అడ్వాన్స్ సప్లిమెంటరీ,మే 16 లోగా ఫీజు గడువు ఇకపోతే ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం జూన్ 3 నుంచి 13 వరకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.అశోక్ వెల్లడించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు మే 16 లోగా తమ తమ స్కూళ్లలో పరీక్ష కోసం ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా ఒక్కో సబ్జెక్టుకు రీకౌంటింగ్ కోసం 500 రూపాయలు, రీ వెరిఫికేషన్ కోసం 1000 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రీ కౌంటింగ్, వెరిఫికేషన్ ఫలితాల ఎదురు చూడకుండా ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలు సూచించారు.

# మండల తహశీల్దార్ సతీష్ ఔదార్యం

**తహశీల్దార్ కార్యాలయంలో అంబలి పంపిణీ**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



వేసవికాలం వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మండల తహశీల్దార్ సతీష్ కుమార్ బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో తన సొంత ఖర్చులతో అంబలి పంపిణీ చేసి,ఔదార్యాన్ని చాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, వేసవికాలం ప్రజలందరూ వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వివిధ పనుల నిమిత్తం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు కాస్తైన ఉపశమనం కలిగించేందుకే అంబలి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తు దారులు దళారులను నమ్మి మోసపోవద్దని, జతపరిచినవి సరైనవి అయితే,దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశించిన సమయంలోగా ధృవపత్రాలు మంజూరు చేయబడతాయన్నారు.

# పదిలో సత్తా చాటిన వరుణ్ సందేశ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



ఈరోజు వెలుబడిన పదవ తరగతి ఫలితాల్లో చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన గాడి పెల్లి వరుణ్ సందేశ్ 571 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచాడు ఇతడు చిన్నగూడూరు ఉన్నత పాఠశాల పాఠశాలకు చెందిన విద్యార్థి చిన్న గూడూరు ఉన్నత పాఠశాల లో మొత్తం విద్యార్థులు 46 మంది విద్యార్థులకు 46 మంది ఉత్తీర్ణత సాధించారు అదేవిధంగా జయ్యారం పాఠశాలకు చెందిన జాటోత్ శైలజబీ566 మార్కులు మార్కులు సాధించింది జయ్యారం పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య38 మందికి 38 మంది ఉత్తీర్ణత సాధించారు మొత్తం మండలంలో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించారు అని మండల విద్యాధికారి రవికుమార్ తెలిపారు

# పదో తరగతి ఫలితాల్లో ట్రినిటీ విద్యార్థులు ప్రభంజనం




టైమ్స్ అఫ్ వార్త - చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత

పదో తరగతి పరీక్ష ఫలితాలలో చౌటుప్పల్ ట్రినిటీ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నూరు శాతం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఉజ్జయిని మంజుల, ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కే వీ బీ కృష్ణారావు, చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మరియు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించి శాలువలతో సత్కారం చేసినారు. పాఠశాల నుండి పదవ తరగతి విద్యార్థులు 109 మంది పరీక్షలు రాయగా 109 మంది కి 109 మంది విద్యా ర్థులు ఉత్తీర్ణత ఫలితాలు సాధించారు. చౌటుప్పల్ టౌన్ లోని ట్రినిటీ పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించి చౌటుప్పల్ టౌన్ లో అగ్రగామిగా నిల బడింది చౌటుప్పల్ మండలం లోనే అత్యధిక మార్కులు 576,575,573, గా చరిత్ర సృష్టించిన ట్రినిటీ విద్యా సంస్థ

# ఐఎన్టియుసి ఆధ్వర్యంలో
# పదవీ విరమణ ఉద్యోగికి ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి ఏరియాలోని కాసీపేట 1 గనిలో గత 42 సంవత్సరాలుగా ఫిట్టర్ గా విధులు నిర్వహించి, బుధవారం పదవి విరమణ పొందుతున్న కే సత్తయ్య ను సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం గని పై నిర్వహించిన కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య ఆధ్వర్యంలో సత్తయ్య కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మణ్ దాస్, సీనియర్ నాయకులు రాజన్న, నాయకులు సొగల కన్నయ్య, పిట్టల శివ, సంతోష్ పాండే, రాజేష్, రాజ్ కుమార్, రాజేష్, తిరుపతి, రోహిత్, రాజ్ కుమార్, డి సాయికుమార్, అలీ, సత్తి, రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (01-05-2025)ma_times of varha main (13-2).qxd 5/1/2025 7:37 AM Page 4



# పెండింగ్ సాదాబైనమా దరఖాస్తులకు మోక్షం

**30 రోజులలో భూమి మ్యూటేషన్**

**దరఖాస్తుల పరిష్కారం**

**రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు**

**పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం**

**అవగాహన సదస్సులలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా పెండింగ్లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులు పరిష్కారం కానున్నాయని, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. బుధవారం నవీపేట్, జక్రాన్పల్లి మండల కేంద్రాలలోని రైతు వేదికలలో వేర్వేరుగా నిర్వహించిన సదస్సులలో భూభారతి చట్టంపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., భూ సమస్యలు పరిష్కరించి రైతులకు వారి భూములపై పూర్తి భరోసా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం - 2025 తెచ్చిందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం భూ సమస్యలను సంబంధిత అధికారి ఎన్ని రోజులలో పరిష్కరించాలనే విషయమై స్పష్టమైన మార్గదర్శకాలు పొందుపరుస్తూ నిర్దిష్ట గడువు విధించారని అన్నారు. అధికారి పరిష్కరించిన భూ సమస్యపై అర్జీదారు సంతృప్తి చెందని పక్షంలో అప్పీలు వ్యవస్థను కూడా ఈ చట్టంలో పొందుపరిచారని తెలిపారు. సివిల్ కోర్టుకు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని, ఇదివరకటి తరహాలోనే రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించారని తెలిపారు. భూ భారతి చట్టంలో కోర్టుకు వెళ్లే అవసరం లేకుండా సమస్యలు పరిష్కరించుకునే అవకాశం గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా భూ వివాదం ఉంటే సివిల్ కోర్టుకు వెళ్లాల్సి వచ్చేదని, భూభారతి చట్టంలో ఆ అవసరం లేకుండా రెండంచెల అప్పీల్ వ్యవస్థ ద్వారా సమస్యలు పరిష్కరించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీలు చేసుకున్న సన్న చిన్నకారు, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తారని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. దీంతో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రావడం వల్ల వాటిని పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. అధికార వికేంద్రీకరణ చేస్తూ భూ భారతి ద్వారా కింది స్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల అనేక సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. భూ భారతిలో మ్యుటేషన్ దరఖాస్తులపై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ క్షేత్రస్థాయిలో విచారించి రిజిస్ట్రేషన్ చేసి, హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. భూ భారతిలో సెక్షన్ 8 ప్రకారం సివిల్ డిక్రీలు, లోకాయుక్త డిక్రీలు, ఇనాం భూములకు ఓ.ఆర్.సీలు తదితర వాటిని జారీ చేసే అధికారాలను ప్రభుత్వం ఆర్డీఓలకు కల్పించిందని కలెక్టర్ వివరించారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న గ్రామాలలో వాటిని ప్రదర్శించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, ఆబాది భూముల రికార్డులను కూడా తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహిస్తారని అన్నారు. భవిష్యత్తులో భూ సమస్యలు తలెత్తకూడదనే ఉద్దేశ్యంతో భూమికి భూదార్ సంఖ్య కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనివల్ల భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. అంతేకాకుండా భూముల సర్వే మ్యాప్ లను సమగ్ర వివరాలు, హద్దులతో పట్టా పాస్ బుక్కులలో పొందుపరుస్తారని అన్నారు. రైతులు లైసెన్స్ సర్వేయర్ ద్వారా సర్వే చేయించి భూముల మ్యాప్ ను సమర్పిస్తే, ప్రభుత్వ సర్వేయర్ పరిశీలించి దానిని పాస్ బుక్కుతో అనుసంధానిస్తారని తెలిపారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో ఏమైనా తప్పులు ఉంటే, భూభారతి చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మే, జూన్ మాసాలలో గ్రామాల వారీగా నిర్వహించే రైతు సదస్సులలో అధికారులే గ్రామాలకు వచ్చి భూ సమస్యలు ఉన్న రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. ఈ నూతన చట్టంపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఇంకనూ ఈ చట్టంలో ఎలాంటి అంశాలు ఉంటే బాగుంటుందనే దానిపై సలహాలు కూడా అందించవచ్చని సూచించారు. ఈ సదస్సులలో నిజామాబాద్ ఇంచార్జి ఆర్డీఓ స్రవంతి, ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు. కాగా, నిజామాబాద్ రూరల్ మండలానికి సంబంధించి గుండారం గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన సదస్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని, భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు

# రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

**జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ బుధవారం ప్రకటనలో సూచించారు. యాసంగి 2024-25 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ఎలాంటి తప్ప,తాలు,మట్టి గడ్డలు లేని నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని, ఇందు కొరకు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న ప్యాడి క్లీనర్స్, తేమ పరికరాలు, హస్క్ రిమూవర్ వాటిని సద్వినియోగం చేసు కోవాలన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కొరకు నేటికీ 332 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, 138 కేంద్రాలతో 24603 టన్నుల ధాన్యాన్ని 2724 రైతుల వద్ద నుండి కొను గోలు చేసి, 8.47 కోట్ల రూపాయలు చెల్లింపు చేయడం జరిగిందని తెలిపారు. వేసవి దృష్ట్యా కొనుగోలు కేంద్రాల వద్ద నీడ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.

# తండ్రి జ్ఞాపకంగా క్రీడా పోటీల నిర్వహణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

చిన్నగూడూరు మండల కేంద్రానికి చెందిన జంపాల వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారుడు జంపాల చక్రధర్ ఈరోజు గ్రామస్థాయి క్రీడలను నిర్వహించాడు మనం ఏ స్థాయిలో కన్నా తల్లితండ్రులను మరవద్దు అని మరోమారు గుర్తుచేస్తూ తండ్రి జ్ఞాపకార్థం క్రీడలను నిర్వహించాడు ఈ కార్యమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మరియు చిన్న గూడూరు మండల విద్యాధికారి రవికుమార్ క్రీడలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామంలో ఉన్న యువత పెద్దలు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు ఈ క్రీడా కార్యక్రమానికి న్యాయ నిర్ణయితగా చిన్న గూడూరు పాఠశాల పిడి జక్కినాగేశ్వర్ మరియు గంగాధరి బాలమల్లు పిల్లిరాములు జంపాల రామ్మూర్తి మారుసాని శీను గాడి పల్లి అనిల్ న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు ఈ క్రీడలలో పాల్గొన్న క్రీడాకారులకు బహుమతులను అందజేయడం జరిగింది

# ఆత్మహత్యలు వద్దు జీవితం ముద్దు..

**ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యత-**

**ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్: డాక్టర్ పరికిపండ్ల అశోక్**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

జీవితం జీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు చిన్న గూడూరులో ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో త్వరలో పోలీసు వారికి చేపట్టబోయే ఆత్మహత్యలు నివారణ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను బ్రోచర్లను పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సైబి పి .ప్రవీణ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని తెలిపారు. చిన్న గూడూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ పి .ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ గత 20 సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు. ఇటీవల పోలీస్ డిపార్ట్మెంట్ లో ఆత్మహత్యలు ఎక్కువగా అవుతున్న సందర్భంగా త్వరలో పోలీస్ వారికి రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు డాక్టర్ అశోక్ తెలిపారు.

# ప్రతి ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలం పాటు పనిచేసి పదవీ విరమణ పొందుతున్న తహశీల్దార్ సంగోజు విజయానందం,ఆఫీస్ సబార్డినేట్ కాసావార్ లక్ష్మణ్ లను జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి శాలువా,పూలమాలలతో సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ,విధులలో శ్రద్ధ, నిబద్ధతతో సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు. పదవీ విరమణ పొందిన అనంతరం వారి శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో,కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న కేజీ కేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రమణ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి గ్రామంలో గోపా గౌర అధ్యక్షులు ముత్యం వెంకన్న తండ్రి ముత్యం బిక్షం ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి స్వగ్రామం ఉగ్గంపల్లిలో జరిగిన దశదిన కర్మ కార్యక్రమానికి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం వి రమణ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కేజీ కేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమ గాని వెంకన్న, గౌని వెంకన్న,గునిగంటి మోహన్, గునిగంటి కమలాకర్,కేజీ కేఎస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్,డోర్నకల్ మండల నాయకులు కరణ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంను, ఇందులో పొందుపరిచిన అంశాలను రైతులు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ (షాది ఖాన) నందు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అనిత, మంచిర్యాల తహశీల్దార్ రఫతుల్లా లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంతో రైతులకు భూమిపై హక్కు, రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు భూముల పూర్తి వివరాలతో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని,వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు సమగ్ర విచారణ జరిపి పట్టా చేయడం జరుగుతుందని వివరించారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించినా ముటేషన్ చేసి రికార్డులో నమోదు చేయడం జరుగుతుందని, పాసు పుస్తకాలలో భూమి పటం నమోదు చేయడం జరుగుతుందని, భూ సమస్యల పరిష్కారానికి 2 అంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, భూధార్ కార్డుల జారీ, ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డు, రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణతో పాటు మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అవకాశం వంటి అంశాలను పొందు పర్చడం జరిగిందని తెలిపారు. భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక మండలాన్ని ఎంపిక చేసి,మండలంలోని అన్ని రకాల సమస్యలను తెలుసుకొని, జూన్ 2 వరకు పరిష్కరించడం జరుగుతుందని, సంబంధిత పూర్తి వివరాలతో ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని, మిగిలిన మండలాలలోని సమస్యలను గుర్తించి,ఆగస్టు 15 లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని,గ్రామస్థాయిలోని సమస్యలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, రైతులకు పట్టాభూమి, లావుని పట్టా, ఇతర రకాల భూములకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వ ఆదేశాలు, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, టైటిల్, పొసెషన్ సంబంధిత సమస్యలు, కోర్టులో కొనసాగుతున్న కేసులను మినహాయించి మిగిలిన వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో పొందుపరిచిన అంశాలను రైతు ప్రయోజనం దిశగా పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమాజంలో ఆధ్యాత్మికతను ప్రేరేపించిన మహనీయుడు బసవేశ్వరుడు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సమాజంలో కుల వ్యవస్థను వ్యతిరేకించి, ఆధ్యాత్మికతను ప్రేరేపించిన మహనీయుడు బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బసవేశ్వరుడి జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై, విశ్వగురు బసవేశ్వరుని చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, 12వ శతాబ్దపు సాధువు, సామాజిక సంస్కర్త, బసవేశ్వరుడు పుట్టినరోజును బసవ జయంతిగా జరుపుకుంటున్నామని, బసవేశ్వరుడు కుల వ్యవస్థను వ్యతిరేకించడమే కాకుండా పనిని ఆరాధించమని, ఏమీ ఆశించకుండా సమాజానికి సేవ చేయాలని తెలపడం జరిగిందని తెలిపారు. అనుభవ మంటపం అనే ఆధ్యాత్మిక వేదికను స్థాపించి, సమానత్వం, సామాజిక న్యాయం అందరికీ అందేలా కృషి చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
01-05-2025
5


# సీఎంసీ లీజ్‌పై తిరుగు బాటు

## తెర పైకి వస్తున్న లోగుట్టు వ్యవహారాలు
## వ్యతిరేకిస్తూ నిరసన తెలుపుతున్న
## స్థానిక సంఘ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




CHRISTIAN MEDICAL COLLEGE AND TEACHING HOSPITAL, DICHPALLY
INTEGRATED MEDICAL SCIENCES & RESEARCH PVT. LTD.
VACANCY POSITION
DIRECTOR, DEAN, PRINCIPAL, PROFESSOR, ASSOCIATE PROFESSOR, ASSISTANT PROFESSOR
ALSO REQUIRED
FOR SUPER SPECIALITY UNITS
Walk in Interview
Dr. Ajja Sreenivas Dr. Vineel Pampati


CHURCH OF SOUTH INDIA TRUST ASSOCIATION
DIOCESE OF MEDAK

నిజామాబాద్ జిల్లా లోని డిచ్పల్లిలో గల చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా కు చెందిన క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ లీజ్ వ్యవహారం తెరపైకి వచ్చింది. గత 25 సంవత్సరాల క్రితం నుంచి నిరుపయోగంగా ఉన్న ఈ సిఎంసి మెడికల్ కాలేజ్ కేవలం ఎన్నికల సమయంలో అధికార యంత్రాంగం ఈ భవనాన్ని, ప్రాంగణాన్ని ఓట్ల లెక్కింపు కోసం వినియోగించు కునేది. అయితే దీనిపై ఇప్పటివరకు పలువురి కన్ను పడినప్పటికీ ఎవరి ఆటలు సాగలేదు. తాజాగా పాలకవర్గం అనధికారికంగా ప్రైవేట్ యాజమాన్యానికి అప్పగించినట్లు తెలియడంతో స్థానిక సంఘ సభ్యులు కన్నెరజేశారు. సుమారు 72 ఎకరాల స్థలంలో మెడికల్ కాలేజ్ తోపాటు ఆసుపత్రి భవనం ఉంది. నిరుపయోగంగా ఉన్న ఈ భవనం పై ఆర్థికంగా అనుభవించేందుకు పాలకవర్గం దీనిపై కన్నేసినట్లు స్థానిక సభ్యులు ఆరోపిస్తున్నారు.అయితే అభివృద్ధి చేయడంలో ఎటువంటి అభ్యంతరాలు లేనప్పటికీ అనధి కారికంగా,స్థానికులకు తెలియకుండా ఇతరులకు కట్ట బెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా వాస్త వంగా అద్దెకిస్తున్న విషయం తెలియకుండానే మెడికల్ కాలేజ్ నిర్వహణ కోసం పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు ఉ ద్యోగ నియామకాల కోసం పత్రిక ప్రకటనలు సైతం జారీ చేసిన విషయం వెలుగు చూసింది. దీంతో స్థానికులు అభ్యంత రాలు తెలపడంతో పాలకవర్గం వెంటనే మరొక ఉ త్తర్వులు జారీ చేస్తూ ఉద్యోగాల నియామకాల నోటిఫికేషన్ అవాస్త వమని స్పష్టం చేస్తూ వెల్లడించింది. పాలకవర్గం జోక్యం లేకుండా గుర్తుతెలియని ఇతర ప్రైవేటు వారు ఇందులోకి ప్రవేశించడం, నోటిఫికేషన్ జారీ చేయడంలో సందేహాలు వ్యక్తం చేస్తూ డిచ్పల్లి పాస్టరేట్ కమిటీ సభ్యుడు మెట్టు శ్యామ్సన్ నాయకత్వంలో సిఎంసి మెడికల్ కాలేజ్ ముందు నడిపల్లి, ధర్పల్లి, డిచ్పల్లి, మెంట్రాజ్ పల్లి, ఆర్మూర్, బర్దిపూర్ కు చెందిన సిఎస్ఐ సభ్యులు నిరసనకు దిగారు. ఇందులో నోటిఫికేషన్ వేసిన వారిలో డైరెక్టర్ల పేరుతో ఉన్న ఇద్దరు డాక్టర్లను నిలదీశారు. ఈ ఆసుపత్రి నిర్వహణకు సంబంధించి ఒప్పంద పత్రం ఏ విధంగా ఉందో చూపిం చాలని పట్టుబట్టారు. వారి వద్ద ఎటువంటి ఒప్పంద పత్రాలు లేవని వారి మౌన వ్యవహరి తేటతెల్లం చేసింది. ఎంతో ఘన చరిత్ర ఉన్న క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ ప్రాంగణాన్ని అన్యాక్రాంతం చేస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఒక క్రైస్తవ సిద్ధాంతానికి చెందిన ఈ ప్రాంత ప్రాంగణాన్ని దానికి భిన్నంగా జరుగుతున్న తీరును ప్రత్యక్షంగా వీక్షించిన స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాతికేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ఈ సిఎంసి మెడికల్ కాలేజ్ ఆసుపత్రిని అభివృద్ధి చేయడంలో తమకు ఎటువంటి అభ్యంతరం లేదని, ఏది ఏమైనప్పటికీ స్థానికులకు సమాచారం అందించి వారిని కలుపుకొని వెళ్లాల్సిన పద్ధతిని పాటించాలని సూచించారు. లేనిపక్షంలో ఎంతటి వారినైనా ఎదుర్కొని తిప్పి కొట్టడంలో వెనుకంజ వేసే ప్రసక్తి లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా ఇక్కడ జరుగుతున్న అనధికార వ్యవహారాన్ని బయటపెట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సూచించారు.

# 15 రోజుల్లో పరిష్కరించకుంటే అన్ని జిల్లాలలో పాదయాత్ర


## రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతుంటే అధికారులు,
## పోలీసులు ఏం చేస్తున్నారు..?
## శ్రీరామనవమి రోజు మహిళలను అవమానించిన తీరు సిగ్గుచేటు
## మాజీ మంత్రి, బిసి రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

శ్రీరామనవమి రోజున గౌడ మహిళలను అవమానించిన గ్రామాభివృద్ధి కమిటీ పై చర్యలు తీసుకొని సమస్య పరిష్కరించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో పాదయాత్ర చేపట్టాలని మాజీమంత్రి, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ డీ. నరసింహ చారి అధ్యక్షతన ఆర్మూర్ లో జరిగిన వీడీసీల వైఖరి కి నిరసనగా చేపట్టిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఆయన సందర్భంగా మాట్లాడుతూ దేశంలో నడిచేది అంబేద్కర్ రాసిన రాజ్యాంగమేనని, బడుగు బలహీన వర్గాల ప్రజలు స్వేచ్ఛగా జీవించాలంటే అంబేద్కర్ రాసిన రాజ్యాంగమేనని గుర్తు చేశారు. ఇంతటి వెసులుబాటు కల్పిస్తే నిజామాబాద్ జిల్లాలో రాజ్యాంగ ఉల్లంఘన జరగడం చాలా బాధాకరమన్నారు. అంతేకాకుండా రాజ్యాంగ ఉ ల్లంఘన జరుగుతుంటే జిల్లా అధికార యంత్రాంగం, పోలీసులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లాలోని ఓ గ్రామంలో శ్రీరామ నవమి రోజున గౌడ మహిళలను అవమానించిన తీరు చూస్తుంటే సిగ్గుతో తలవంచుకోవాల్సిన పరిస్థితి నెలకొనడం చాలా బాధాకరమన్నారు. ముఖ్యంగా కుల వృత్తుల వారిపై గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలు మితిమీరిపోతున్నాయని ఆయన అన్నారు. అనవసరమైన కారణాలను సృష్టించి జరిమానాల పేరుతో లక్షలు మోపుతూ, కుల వృత్తుల వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ ఈ కులవృత్తుల జీవితాలను దుర్భర పరిస్థితికి నెట్టేయడం దౌర్జన్య చర్య అని ఆయన ఆరోపించారు. వీటన్నిటిని తిప్పి కొట్టడంలో బడుగు బలహీన వర్గాలైన కుల వృత్తుల ఆధారపడే వారంతా చాకలి ఐలమ్మ, కొరం భీమ్, అంబేద్కర్ స్ఫూర్తితో చేయి చేయి కలిపి నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు. అవసరమైతే 15 రోజుల తర్వాత ఈ సమస్య పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పాదయాత్ర చేపడుతూ వంట వార్పు వంటి నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుడదామని ఆయన అన్నారు. అంతకుముందు ఆర్మూర్ లోని ఎం ఆర్ గార్డెన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అక్కడ జరిగిన సభ అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ డి. నరసింహ చారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రాజారాం యాదవ్, దేగం యాద గౌడ్, వి. ప్రభాకర్, గంగాధర్, నరేందర్, శంకర్, భూమన్న, నరసాగౌడ్, రామా గౌడ్, గౌడ మహిళలు

# యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి







## రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ తో అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు, మిల్లులు, గోదాములకు తరలింపు, కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు, అకాల వర్షాలు, ఎండ తీవ్రత దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, యాసంగి 2024- 25 వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, ఇందు కొరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్, గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాగింగ్ చేయబడిన మిల్లులకు వెంటనే తరలించాలని, అకాల వర్షాలు, వడగాలులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, సిఎంఆర్ డిఫాల్టర్ రైస్ మిల్లులపై చర్యలకు ఉపక్రమించాలని తెలిపారు. జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గోనె సంచులు అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం త్రాగునీరు, ఓఆర్ఎస్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అకాల వర్షాలు, వడగాలుల పట్ల తగు చర్యలు తీసుకుంటున్నామని, బ్యాంకు గ్యారంటీ సమర్పించిన మిల్లులకు ధాన్యం పంపించడం జరుగుతుందని తెలిపారు. గత సీజన్ సిఎంఆర్ బియ్యం అందించని మిల్లులపై సమీక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోటీల్లో విజయ్ విద్యార్థుల ప్రతిభ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాలలో విజయ్ హై స్కూల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారని పాఠశాల కరస్పాండెంట్ వి. ప్రభాదేవి తెలిపారు. తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయిలో వివిధ పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో విజయ్ హై స్కూల్ లో ఏడవ తరగతి చదువుతున్న వన్షీ బన్సల్ ప్రథమ బహుమతి గెలుచుకోగా వ్యాసరచన పోటీలలో 8వ తరగతి చదువుతున్న ఆర్. శ్లోక ద్వితీయ బహుమతిని అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ టి. వసంత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ పి. సుజాత విద్యార్థులను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

# కుల గణన పై హర్షం వ్యక్తం చేసిన బిసిటియు

## కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం
## బి సి టి యు జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కేంద్ర కేబినెట్ త్వరలోనే జనాభా లెక్కల తో పాటు కులగణన చేపట్టాలని తీసుకు న్న నిర్ణయాన్ని స్వాగతి స్తున్నామని బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఒక ప్రకట నలో తెలిపారు. దాదాపు రెండు సంవత్స రాలుగా జనగణనలో బిసి గణను చేపట్టాలని బిసిటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామని, ఇప్పటికైనా బిసి లకు జన గణన తరువాత జనాభా దామా షా ప్రకారం విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎస్ఎస్‌సి ఫలితాలలో ఆర్మూర్ నారాయణ విద్యార్థుల ప్రభంజనం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తాజాగా వెలువడిన పదవ తరగతి వార్షిక ఫలితాలు ఫలితాల్లో ఆర్మూర్ లోని నారాయణ పాఠశాల విద్యార్థులు భంజనం సృష్టించారు. తెలంగాణ ప్రభుత్వ ఇచ్చిన మార్కుల పరంగా డి. రాఘవేంద్ర 589 మార్కులు సాధించి ఆర్మూర్ డివిజన్ లోనే ప్రథమ స్థానం సాధించగా బి. సాన్వి 583 సాధించిన ద్వితీయ స్థానంలో నిలిచిందని తెలపారు. మొత్తం 44 విద్యార్థులు వార్షిక పరీక్షకు హాజరు కాగా అందులో 580కి పైగా 6 మంది విద్యార్థులు, 570 కి పైగా 8 మంది విద్యార్థులు, 560 కి పైగా 7 మంది విద్యార్థులు, 550 కి పైగా 8 మంది విద్యార్థులు, 540 కి పైగా 4 మంది విద్యార్థులు, 520 కి పైగా ముగ్గురు విద్యార్థులు మిగిలిన విద్యార్థు ఉన్నారు. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఆర్మూర్లోనే కొత్త రికార్డులను సృష్టించారని ప్రిన్సిపల్ రజనీ కుమారి సంతోషం వ్యక్తం చేశారు. ఈ వేడుకలలో పాఠశాల జనరల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, డీజీఎమ్ రమణ రెడ్డి, ఏజీఎమ్ శివాజీ మాట్లాడుతూ... పదవ తరగతి రెండవ బ్యాచ్ లోనే ఇంత అద్భుత మైన ఫలితాలను అందించడానికి సహకరించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ జిల్లాలోనే ద్వితీయ స్థానంలో నారాయణ విద్యార్థులు నిలిచినందుకు గాను వర్షం వ్యక్తం చేశారు. రాబోయే సంవత్సరంలో కూడా ఇంతకంటే అద్భుత మైన ఫలితాలను అందించాలన్నారు.

# పదిలో మెరిసిన మైనారిటీ గురుకుల విద్యార్థులు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో బోధన్ పట్టణంలోని బాలికల మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ఎండి ఇఫ్రా కౌశీర్ 558మార్కులు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకువచ్చారు. పదిహేను మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ కె. పద్మజ తెలిపారు. బి. మౌనలిసా 540,ఆర్. కీర్తన సౌమ్య 534మార్కులు సాధించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# మానవత్వాన్ని చాటుకున్న నర్మెట పదవ తరగతి పూర్వ విద్యార్థులు...



- మహిళా స్నేహితురాలి కి, 25 వేలు ఆర్థిక సాయం..
- స్నేహితులంటే ఇలా ఉండాలని ప్రతి ఒక్కరికి
- చాటి చెబుతున్న నర్మెట్ట పదవ తరగతి విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

ఇటీవల మరణించిన గంధ మల్ల యాదగిరి కుటుంబాన్ని పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పూర్వ విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు.జడ్పిహెచ్ఎస్ 1998–1999 బ్యాచ్ నర్మెట్ట లో పదవ తరగతి చదివిన చిన్ననాటి విద్యార్థి మిత్రులు గంధ మల్ల యాదగిరి నివాసానికి విచ్చేసి ఆయనకు ఆత్మ శాంతించాలని సంతాపం తెలియజేశారు. మిత్రులు మాట్లాడుతూ గంధ మల్ల యాదగిరి అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని అదేవిధంగా వాళ్ళ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని కల్పించాలని కోరుకుంటూ, తమ తో పాటు పదవ తరగతి చదివి 26 సంవత్సరాలు అవుతున్న తోటి మిత్రులు, మహిళా స్నేహితురాలు కు సహాయం చేసి ఆ కుటుంబానికి 25 వేలఆర్థిక సాయం చేసి, ఆ కుటుంబ సభ్యులకు అండదండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంతం వెంకటేశ్వర్లు, ఎండి రజాక్, సుద్దాల లింగారెడ్డి, దయాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, సునంద రెడ్డి, మహంకాళి నర్సింలు, బందారం భూమయ్య గౌడ్, కుటుంబ సభ్యులు తోటి చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో ఎడపల్లి మండలంలో 96 శాతం ఉత్తీర్ణత...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో మూడు స్కూల్లలో తప్ప మిగతా అన్ని పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో బాలికలదే హవా కనబడింది.బుధవారం వెలువడిన పది పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 96.52 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్చార్జి మండల విద్యాధి కారి శివలింగ్ గాలప్ప తెలిపారు.గత ఏడు పరీక్ష ఫలితాల లాగే ఈ ఏడు బాలికలే ముందంజలో ఉండి మండల టాపర్లుగా నిలిచారు.మహాత్మ జ్యోతిభా పూలే బాలుర గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి ఓ అఖిల్ 569 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలవగా, తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలకు చెందిన దాసరి ఆదిత్య 566 మార్కులు సాధించి మండలంలో రెండవ స్థానంలో నిలవగా అదే పాఠశాలకు చెందిన జి వైష్ణవి 564 మార్కులు సాధించి మండలంలో తృతీయ స్థానంలో నిలవగా, 561మార్కులతో దివ్య, శ్రీనిధి లు నాల్గవ స్థానాల్లో నిలిచారు. జడ్పీ హెచ్ ఎస్ జాన్కంపేట్ కు చెందిన యూ రసజ్ఞ విద్యార్థిని 542 మార్కులు సాధించి మండలంలో ఐదవ స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా ఎంఈఓ శివలింగ్ గాలప్ప మాట్లాడుతూ...మండలంలో మొత్తం 403 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 389 మంది విద్యార్థులు ఉతీర్ణులయ్యారన్నారు. మండలంలో 13 పాఠశాలకు గాను 4 పాఠశాలలు100 శాతం ఉతీర్ణత సాధించాయని, తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల 100 శాతం ,పోచారం, జాన్కంపేట్, కుర్నాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జైతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 24మంది విద్యార్థులకు గాను 23 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 95.83 శాతం ఉతీర్ణత సాధించిందని. నెహ్రూ నగర్ ఉర్దూ మీడియం లో 33మంది విద్యార్థులకు గాను 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 96.96 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. కేజీబీవీ, మంగళ్ పహాడ్ జడ్పీ హెచ్ఎస్ స్కూల్లలో 80 శాతం ఉత్తీర్ణత సాధించగా, మిగతా పాఠశాలల్లో 90 శాతం కు పైగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాద్యాయుల శ్రమ,విద్యార్థుల కృషి వల్లే మంచి ఫలితాలు సాధించగలిగామన్నారు.

### పదో తరగతి మండల టాపర్ జెడ్పిహెచ్ఎస్
## పోతంగల్ కలాన్ విద్యార్థిని మిట్టపల్లి భవ్య శ్రీ
### రెండవ స్థానంలో కే. టి.ఎస్ విద్యార్థి హెచ్. రాందాస్




టైమ్స్ అఫ్ వార్త -గాంధారి

బుధవారం వెలువడిన పదవ తరగతి ఫలితాలలో గాంధారి మండలంలో పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు 93% ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధి కారి శ్రీహరి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఫలితాలలో జెడ్. పి. హెచ్.ఎస్ పోతంగల్ కలాన్ విద్యార్థిని మిట్టపల్లి భవ్య శ్రీ 571 మార్కులతో మండల టాపరుగా నిలిచారని తెలిపారు. వీరి తండ్రి లేకపోయినా తల్లి మిట్టపల్లి వనిత వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కూతురుని చదివించారు తెలిపారు. అలాగే రెండో స్థానంలో హెచ్. రాందాస్ 556 కె.టి. ఎస్ పాఠశాల విద్యార్థి నిలిచారని, కస్తూరి సృజన 542 జెడ్.పి.హెచ్. ఎస్ గాంధారి మూడో స్థానంలో నిలిచారాని పేర్కొన్నారు. మండలంలో పదవ తరగతి పరీక్ష రాసిన విద్యార్థులు (377) పాసైన విద్యార్థులు( 351) ఫెయిల్ అయిన విద్యార్థులు(26)అని తెలిపారు.మండలంలోని ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ మండల విద్యాధికారి శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు.

## పది ఫలితాల్లో శ్రీ విజయసాయి ప్రభంజనం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి హైస్కూల్ విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో తమ సత్తా చాటారు.600 మార్కులకు గాను పీ.శ్రీనిధి,డీ ప్రతీక్ భగత్ లు 584 మార్కులు సాధించారు.ఎమ్ వైష్ణవి,మిఫ్రా ఫాతిమా,కే కౌశిక్,కళ్యాణ్ లు 583 మార్కులు సాధించారు.పాఠశాలకు చెందిన 33మంది విద్యార్థులు ఏ1 గ్రేడ్ సాధించగా శ్రీ విజయ సాయి ఉన్నత పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించిందని పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ తెలిపారు ఇంతటి ఘనవిజయం సాధించడానికి కారకులైన ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

వర్ధన్నపేట,30ఏప్రిల్,టైమ్స్ ఆఫ్ వార్త:



అదుపు తప్పి, ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో చోటుచేసుకుంది. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారులోని రాయి కుంటకు వెళ్ళే దారిలో ట్రాక్టర్ అదుపు తప్పి, బోల్తా పడి డ్రైవర్ ఇటికాల రవి (40) మృతి చెందాడు. మృతుడు కట్ర్యాల గ్రామానికి చెందిన వ్యక్తిగా స్థానికులు, పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి ప్రమాదంపై విచారణ చేపట్టామని ఎస్సై చందర్ తెలిపారు.

## పదిలో ఇందూర్ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం...





INDUR
HIGH SCHOOL

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో బోధన్ పట్టణంలోని ఇందూర్ హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. విద్యార్థిని టి.సంజన 588 రాష్ట్ర స్థాయి లో ఉత్తమ మార్కులు సాధించారు. 21 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించారు.120మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారు. ఎమ్ ఐశ్వర్య 582, జే సంజన 572, కీర్తన 567, మార్కులు సాధించారు. సబ్జెక్టుల వారిగా 51 మంది విద్యార్థులు 10 గ్రేడ్ సాధించారు. ఈ సందర్భంగా ఇందూర్ పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ మాట్లాడుతూ..తమ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు.తమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 550 మార్కులు సాధించడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.


## ఎస్ఎస్సి లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు
### 586 మార్కులు సాధించిన రక్షిత, 582 మార్కులు సాధించిన వైశాలి

టైమ్స్ ఆఫ్ వార్త- నిజామాబాద్ విద్యావిభాగం



2024 – 25 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో నిజామాబాదు జిల్లాలో ప్రభుత్వ, లోకల్ బాడీ పాఠశాలల్లో ప్రథమ స్థానం సాధించిన పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డొంకేశ్వర్ విద్యారర్థిని తోట రక్షిత 586 మార్కులు సాధించగా మరో అత్యుత్తమ ఫలితం సాధించిన డి. వైశాలి 582 మార్కులు సాధించింది. పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డొంకేశ్వర్ పాఠశాల నుంచి పరీక్షకు హాజరైన విద్యార్థులు 74 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 100% ఉత్తీర్ణత సాధించడం గమనార్హం .అందులో 20మంది విద్యార్థులు 560 పైగా మార్కులు సాధించడం ప్రభుత్వ పాఠశాలలో చరి త్ర సృష్టించ డమే అవుతుందని గేజీటెడ్ ప్రధానోపాధ్యాయుడు సురేష్ కుమార్ తెలిపారు.ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు,వారి తల్లి దండ్రులకు ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు.

## విజయ్ హై స్కూల్‌లో 100% ఉత్తీర్ణత
### ఇషిత 588, యూనిస్ సోషల్ 587,
### తనుశ్రీ 586 మార్కులతో ఉత్తమ స్థానాలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

పదవ తరగతి వార్షిక పరీక్షల్లో స్థానిక విజయ్ హై స్కూల్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారని విజయ్ విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ అమృతలత తెలిపారు. 2024 – 25 సంవత్సరానికి గాను పదవ తరగతి వార్షిక పరీక్షల్లో తమ పాఠశాల నుంచి 188 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గరిష్ట 600 మార్కులకు గాను ఇషిత 588, యూనిస్ సోషల్ 587, తనుశ్రీ 586 మార్కులు సాధించగా మిగతా విద్యార్థులలో 158 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, విద్యార్థులకు ఉత్తమ బోధన అందించిన ఉపాధ్యాయ బృందానికి విజయ్ విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత అభినందనలు తెలిపారు.

## ఎస్ఎస్సిలో 98.75% ఉత్తీర్ణత
### మొతటి ర్యాంక్ అలేఖ్య.రెండవ ర్యాంక్ మనోజ్ఞ



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలంలో 2025 సం.లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో,98.75% ఉత్తీర్ణుల య్యారు. మండల పరిధిలో 312 బాలూరు, 334 బాలికలు పరీక్షలు వ్రాయగా, 305 బాలురు , 331 బాలికలు ఉత్తీర్ణులయ్యారు. మండలంలో మొదటి ర్యాంక్ మదన్ పల్లి జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థిని అలేఖ్య.మానిక్ బండార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మనోజ్ఞ రెండవ ర్యాంక్ సాధించారు. బలురు 93, బలికలు 185, విద్యార్థులు 500 మార్కులు సాధించారని మాక్లూర్ మండల విద్యాది కారి సత్యనారాయణ తెలిపారు.అలాగే మాక్లూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 59 విద్యార్థిని విద్యారులు పరీక్షలు వ్రాయగా, 55 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యరని 4 గురు అనుతీర్ణులు అయ్యారని, అందులో టి రాసాజ్ఞ 520 మార్కులతో మొదటి ర్యాంక్ సాధించారాని మాక్లూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీహరి తెలియజేశారు.

TIMES OF VARTHA (01-05-2025)ma_times of varha main (13-2).qxd 5/1/2025 7:37 AM Page 7



# భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచం లాంటిది

**భూమి ఉన్న ప్రతి రైతు కు భూ భద్రత**

**మనిషికి ఆధార్ కార్డు లాగానే భూమికి భూదార్**


**ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జిహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సు కార్యక్రమంలో రాజేంద్ర నగర్ ఆర్ డి ఓ వెంకట్ రెడ్డి ,శేరిలింగంపల్లి తహసీల్దార్ వెంకారెడ్డి, రెవెన్యూ సిబ్బంది కార్పొరేటర్లు, దొడ్ల వెంకటేష్ గౌడ్, రాగం నాగేందర్ యాదవ్, హమీద్ పటేల్, జగదీశ్వర్ గౌడ్, నార్నే శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ ,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.భూ భారతి - కొత్త ఆర్ ఓ ఆర్ చట్టమని అందులో భాగంగా భూమి హక్కులు భద్రం.. భూ సమస్యల సత్వర పరిష్కారం.. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు అని పేర్కొన్నారు..భూ భారతి చట్టం.. రైతుల చుట్టమని అన్నారు. రైతుల మేలు కోసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కోసం ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం భూధార్ కార్డుల జారీ చేస్తుందని, రైతులకు ఉచిత న్యాయ సహాయం చేసే విధంగా వెసులుబాటు కల్పిస్తుందని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టం 2025 లో పొందుపరిచిన అంశాలు రైతుల సమస్యల పరిష్కారానికి ఎంతో మేలు చేస్థాయి అని, భూమి అనేది ఒక రైతు జీవితానికి చాలా పెద్ద ఆధారమని, ముఖ్యంగా భూ భారతి చట్టంలోఅప్పీలు వ్యవస్థ చాలా కీలకమైనది అని,రైతు కు ఒక వేళ అన్యాయం జరిగితే అప్పీల్ చేసుకోవడం ద్వారా న్యాయాన్ని పొందవచ్చు అని, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ ,సి సి ఎల్ ఏ స్థాయిలో అప్పీల్ చేసుకోవచ్చు అని,భూమి హక్కులను రక్షించడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని తెలంగాణ భూభారతి చట్టం ద్వార భూమి రిజిస్ట్రేషన్ రికార్డుల నిర్వహణను పూర్తిగా పారదర్శకంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనానికి అనుగుణంగా తీర్చిదిద్దామన్నారు ఇకపై భూవివాదాలకు స్థానం లేకుండా భద్రమైన భూమి హక్కులు అందరికీ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పి ఏ సి చైర్మన్ గాంధీ. తెలియచేసారు.భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని,ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించు కోవచ్చున్నారు, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చున్నారు.జూన్ నెల నుంచి తహసీల్దార్లు మండలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు,రైతులు తమ భూములను ఆన్ లైన్లో చూసుకునే అవకాశం ఉంటుందన్నారు.గతంలో ఏవైనా భూ సమస్యలు వస్తే కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని భూ భారతితో 90శాతం తహసీల్దార్ వద్దే పరిష్కారం అవుతాయని తెలిపారు..లేదంటే ఆర్డీవో,కలెక్టర్లకు అప్పీల్ చేసు కోవచ్చున్నారు, భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులు బాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిఏసి చైర్మన్ గాంధీ రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ చంద్రారెడ్డి,ఆర్ఐ శ్రీనివాస్ ,అధికారులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# అల్లాపూర్ లో ముత్యాల పోచమ్మ వారి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

అల్లాపూర్ డివిజన్ పర్వత నగర్ పేస్ 2లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ముత్యాల పోచమ్మ అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా ఆలయంలో గత మూడు రోజులుగా వేద బ్రాహ్మణులు హెూమాలు,వివిధ క్రతువులు నిర్వహించారు.భక్తులకు పెద్ద ఎత్తున అన్నసంతర్పణ చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం,ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్,కృష్ణ రాజపుత్,స్థానిక నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

# శ్రీ ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న జనసేన నాయకుడు : ప్రేమ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ పర్వత్ నగర్ లో శ్రీ శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ గుడి దేవాలయం కమిటీ సభ్యులు పులిగోళ్ళ శ్రీనివాస్ ,శివ యాదవ్ ఆహ్వానం మేరకు కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో జరిగిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,కలిగినీడి ప్రసాద్, పవన్ నాయుడు, పులగం సుబ్బు, దేవాలయ కమిటీ సభ్యులు ఫణి కుమార్, వెంకటేష్, సుదర్శన్ రెడ్డి, మనీ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేస్తున్న మేధావులను, విద్యావంతులను సన్మానించిన రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా, కూకట్ పల్లి 121 డివిజన్ లో పంచ తీర్థం నుండి సమానత్వం వరకు డాక్టర్ అంబేద్కర్ పట్ల బీజేపీ నిబద్ధతను వ్యక్తపరుస్తూ, సమసమాజ స్థాపన కోసం అణగారిన వర్గాల ప్రజలను చైతన్య పరుస్తూ సత్యాన్ని ఆవిష్కరిస్తూ సమాజంలోని రుగ్మతులను ఎదుర్కొంటూ అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేస్తున్న మేధావులను విద్యావంతులను, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, లాడే జయహరి (డీన్ - ఆర్%ఉ%డి కేజీ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ), కొమ్ము సత్తయ్య ( వ్యాపారవేత్త ), పోతరాజు హేమలత (మహిళా సమైక్య అధ్యక్షురాలు), సింగురి శిల్పా (న్యాయవాది), బి.శరత్ (న్యాయవాది) లను మర్యాదపూర్వకంగా కలిసి వారిని అభినందించి ఘనంగా సన్మానించారు. అనంతరం దయార్ గూడ లో జరిగే నిరంతర నిత్యమాల కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జ్ఞాన జ్యోతినీ వెలిగించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు,జిల్లా నాయకులు జక్కుల వినయ్, డివిజన్ నాయకులు కట్ట శంకర్ రెడ్డి,చెగురి మహేష్, ఈరంటి సాయి కుమార్, సంతోష్ గుప్తా,రమణ రెడ్డి, దుర్గేశ్వర్ రావు,శేఖర్,రామ కృష్ణ చారి, అంబేద్కర్ సంఘం సభ్యులు, బస్తీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో పట్టణానికి చెందిన శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించి, పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత శాతంతో పదో తరగతి పరీక్ష ఫలితాలలో విజయదుంభి మోగించారని పాఠశాల ప్రిన్సిపల్ ఎం రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ, చైతన్య పాఠశాల విద్యార్థులు మిగిలిన పాఠశాలల విద్యార్థుల కంటే అద్భుత ఫలితాలు సాధిస్తూ, ముందంజలో దుసుకుపోతున్నారని తెలిపారు. ఈ ఏడాది తమ పాఠశాల నుంచి 45 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, కొండ బత్తుల వినూత్న 585 మార్కులతో మండల మొదటి ర్యాంకు, మంచిర్యాల జిల్లాకి మూడవ ర్యాంకుగా నిలిచిందని, అదేవిధంగా కొండ బత్తుల నిత్య 574, పెద్ది అధిత్రి 572, మహాలక్ష్మి 570 అత్యధిక మార్కులతో ముందున్నారని తెలిపారు. 45 మందితో శత శాతం ఉత్తీర్ణులై, విజయం సాధించారని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన ఒత్తిడి లేని విద్యా, నిష్ణాత్తులైన ఉపాధ్యాయులతో ప్రణాళిక బద్ధమైన బోధన, చిన్న తరగతుల నుండే నిరంతర సమగ్ర మూల్యాంకనంతో, అధ్యాయనంతో ఇటువంటి అద్భుత విజయాలు సాధించగలమని తెలిపారు. ఇంతటి విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య,చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్,ఏజిఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, పదవ తరగతి ఇంచార్జ్ రవితేజ, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ లు నూకల సునీత, తిరుమల, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# మందుబాబులకు కమ్యూనిటీ సర్వీస్ శిక్ష



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఇటీవల జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణ ట్రాఫిక్ సిఐ బి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 12 మందికి శిక్షను విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందని మంచిర్యాల ట్రాఫిక్ సిఐ బి సత్యనారాయణ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని బుధవారం కోర్టులో హాజరు పరచగా, వారిలో 5 గురికి మంచిర్యాల సెకండ్ అడిషనల్ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే నిరోషా కమ్యూనిటీ సర్వీస్ శిక్ష కింద నాలుగు రోజులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిని శుభ్రపరచాలని శిక్ష విధించగా, మరో 7 గురికి 16 వేల రూపాయలు జరిమానా విధిస్తూ, తీర్పును వెల్లడించిందని తెలిపారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

# కృష్ణవేణి రాఘవేంద్ర ఉన్నత పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న జిల్లాలోని లక్షెట్టిపేట్ లోని కృష్ణవేణి రాఘవేంద్ర ఉన్నత పాఠశాలపై వెంటనే చర్యలు తీసుకుని, పాఠశాలను రద్దు చేసి, పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షెట్టిపేట్ లోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల పేరు మీద కృష్ణవేణి రాఘవేంద్ర ఉన్నత పాఠశాల నడిపిస్తూ, ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారని ఆరోపించారు. అదేవిధంగా ఆ పాఠశాల భవనం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిఓ నెంబర్ 1 ప్రకారం కనీస సౌకర్యాలు అనుమతులు ఫైర్, మైదానం, గ్రిల్స్ లేకుండా నిర్వహిస్తున్నారని, పాఠశాలలో ముందస్తు తరగతులు నిర్వహిస్తూ, పుస్తకాలు, స్టేషనరీ అమ్ముతూ, పాఠశాలను సూపర్ మార్కెట్ లాగా తయారు చేసి, విద్యను వ్యాపారం చేస్తున్నారన్నారు. ఆ పాఠశాల సిబ్బందిని మండుటెండలో ఇంటింటికి తిప్పుతూ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మాయ మాటలు చెబుతూ, ప్రచారం చేస్తూ, ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ నిర్వహిస్తున్న ఆ పాఠశాల పై విచారణ జరిపి, చర్యలు తీసుకొని, సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# పది ఫలితాలలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థుల సత్తా

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-







రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాల విద్యార్థులు మరోసారి మంచి ఫలితాలు సాధించి, సత్తా చాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ, పాఠశాల నుండి పదవ తరగతిలో 95 శాతంతో మంచి ఫలితాలు సాధించామని తెలిపారు. పదవ తరగతిలో 566 మార్కులతో చెల్పూరి సిరి మొదటి స్థానం సాధించగా, 559 మార్కులతో తాండ్ర అక్షర దీపిక, కుడిదల అశ్విక్ తేజ లు రెండవ స్థానం సాధించారన్నారు. అదే విధంగా 34 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం గర్వకారణమని తెలిపారు. ఈసందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్, ఉపాధ్యాయులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతూ, అభినందించారు. ఇంతకైనా మెరుగైన ఫలితాలు సాధించడం కోసం ఇంకా కృషి చేస్తామని తెలిపారు.

# ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వం ఆధీనంలోనే ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రభుత్వ రంగ సంస్థలు ప్రభుత్వం ఆధీనంలో ఉండాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముష్కి సమ్మయ్య తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ, 139వ మేడే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. సభలు, సమావేశాలు నిర్వహించి, మేడే ప్రాముఖ్యతను నూతన ఉద్యోగులకు తెలపాలన్నారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడలని, కార్మిక చట్ట సవరణలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చడానికి ఉపసంహరించుకొని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సింగరేణిలో నూతన బొగ్గు గనులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, పి బానయ్య, నాయకులు సత్యనారాయణ, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, ఆంటోని దినేష్, ఎగ్గేటి రాజేశ్వరరావు, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, సిహెచ్చి శర్మ, సంజీవ్ కుమార్,కే ఓదెలు, పారుపల్లి రాజేశం, గుమ్మడి సంపత్ లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 01-05-2025


## పది ఫలితాల్లో లక్షెట్టిపేట గురుకుల బాలికల పాఠశాల విజయకేతనం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-












ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో జిల్లాలోని లక్షెట్టిపేట్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థినులు విజయ దుందుభి మోగించారు. ఈసందర్భంగా విద్యాలయం ప్రిన్సిపల్ కే రమా కళ్యాణి మాట్లాడుతూ, పదవ తరగతిలో 79 మంది బాలికలు పరీక్షకు హాజరుకాగా, 79 మంది ఉత్తీర్ణులై, 100 శాతం ఉత్తీర్ణత శాతం సాధించడం జరిగిందన్నారు. పాఠశాల టాపర్ గా గొల్ల శృతిక 563/600 మార్కులతో మొదటి స్థానంలో నిలువగా, అక్కల సాయి త్రినిత 561 మార్కులతో రెండవ స్థానంలో, ఉప్పు వైష్ణవి 557 మార్కులు, బదావత్ దీపిక 555 మార్కులు, కోకిల తేజస్విని 550 మార్కులు సాధించి, పాఠశాల టాపర్ లుగా నిలిచారని తెలిపారు. అదేవిధంగా 79 మంది బాలికలలో దాదాపు 35మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించి, పాఠశాల ఘనతను మరోసారి నిలిపినట్టు తెలియజేశారు. ఈసందర్భంగా అద్భుతమైన ఫలితాలను సాధించిన టాపర్ లను, ఇతర విద్యార్థినులను కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే మహేశ్వరరావు, ఉపాధ్యాయులు కే శ్రీలత, హెచ్ శ్రీలత, ఉమాదేవి, సరస్వతి, భాగ్యలక్ష్మి, రజిత, మంజుల రాణి, ప్రవీణ, హేమలత, సుజాత లు అభినందించారు.

## పదవ తరగతిలో గిరిజన హాస్టల్ విద్యార్థుల విజయభేరి

**500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు**

**విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయుడు రాందాస్**

వర్ధన్నపేట,ఏప్రిల్ 30,టైమ్స్ ఆఫ్ వార్త:



పదవ తరగతి ఫలితాలలో గిరిజన హాస్టల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని గిరిజన బాలికల వసతి గృహంలో గల పాఠశాలలో పదవ తరగతి (2024-2025) విద్య సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పరీక్షలు నిర్వహించి, విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో గిరిజన బాలికల వసతి గృహ పాఠశాల విద్యార్థులు వందకి 100% ఉత్తీర్ణత సాధించారని, కొందరు విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించి, ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందాస్ తెలిపారు. అత్యధికంగా మనవత్ దీపిక 516, వేముల తేజశ్రీ 503 మార్కులు సాధించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉపాధ్యాయులు బోధించిన బోధనని విద్యార్థులు శ్రద్ధగా విని, కష్టపడి చదివి, పరీక్షలలో ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించినందుకు విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు సకాలంలో నిర్వహించాలి

- **పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ఉపాధ్యక్షులు బి.నర్సింహారావు**
- **కె.యు.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రంకు వినతి పత్రం ఇచ్చిన పీడీఎస్ యు బృందం**

కేయూ క్యాంపస్,30ఏప్రిల్,టైమ్స్ఆఫ్ వార్త:



డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలను సకాలంలో నిర్వహించాలని పి.డి.యస్.యు. రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ఉపాధ్యక్షులు బి.నర్సింహరావు డిమాండ్ చేశారు. బుధవారం కె.యు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రన్ కు పి.డి.ఎస్.యు. బృందం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వి,బి.నరసింహారావు లు మాట్లాడుతూ.. కె.యు. పరిధిలో డిగ్రీ 2,4,6 సెమిస్టర్ పరిక్షలు దఫ దఫాలుగా వాయిదా వేయడం జరుగుతుందని, దీని మూలంగా విద్యార్థులకు పీజీ, లా సెట్, బి.ఎడ్ లాంటి అనేక ఎంట్రన్స్ కోర్సులకు పరీక్షలు రాసుకునే అవకాశం లేకుండా పోతున్నదని, దీనితో ఫైనల్ ఇయర్ విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వాలు విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు సమ్మె బాట పట్టాయని, ప్రభుత్వాల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో వారు పరీక్షలు నిర్వహించలేమని చేతులెత్తేశారని తెలిపారు. దీని మూలంగా ప్రభుత్వం, ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల నడుమ విద్యార్థులు నలిగిపోతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో చర్చలు జరిపి, ఫీజు రీయింబర్స్మెంట్ సమస్యను పరిష్కరించి, డిగ్రీ విద్యార్థులకు సకాలంలో పరీక్షలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మే మొదటి వారం లో డిగ్రీ పరీక్షలు నిర్వహిస్తామని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.యస్.యు. కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి వి.కావ్య, ఉపాధ్యక్షులు అనూష, గణేష్, సహాయ కార్యదర్శి యాదగిరి, శ్రీజ, సాధన యూనివర్సిటీ నాయకులు చారి, లోకేష్, వినయ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999